## కుల వృత్తులవారు ఆర్థిక సహాయంకై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు

**-జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, జూన్11 ప్రభాతవార్త:** బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారు ఆర్థిక సహాయంకై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని, హార్డ్ కాపీ సమర్పించవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా వివరణ ఇంచ్చిందన్నారు. 18 నుండి 55 సంవత్సరాలలోపు వయస్సు కలిగి, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాలలో లక్షన్నర, పట్టణ ప్రాంతాలలో 2 లక్షలలోపు ఉన్న వారు ఆర్థిక సహాయం పొందుటకు అర్హులని అన్నారు. కాగా కుటుంబంలోని ఒకరికి మాత్రమే ఈ ఆర్థిక సహాయం వరిస్తుందని, గత ఐదేండ్లలో ఏ ప్రభుత్వ శాఖ నుండి లబ్ధిపొందినా అనర్హులని ఆయన పేర్కొన్నారు. ఈనెల 20లోగా టీఎస్‌బీసీఎం ఎంఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తూ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అప్‌లోడ్ చేయాలని సూచించారు. తిరిగి భౌతికంగా జిరాక్స్ ప్రతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేదా మున్సిపల్ కమీషనర్‌కు సమర్పించవలసిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త


## బిఆర్ఎస్ హయాంలోనే కోహీర్ అభివృద్ధి

**రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్**

**జహీరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలోనే జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రైల్వేబోర్డు సభ్యులు షేక్ ఫరీద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హయాంలో నియోజకవర్గంలోని కోహీర్ మండలంలో 50 పడకలక ఆసుపత్రి, బిలాల్‌పూర్‌లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, రైల్వే బ్రిడ్జి నిర్మాణం, పాఠశాల భవనానికి ప్రత్యేక నిధులు, కోహీర్ నుంచి దర్గా వరకు రోడ్డు నిర్మాణం, ఎంపి బిబి పాటిల్ చొరవతో కోహీర్ రైల్వే స్టేషన్‌లో కర్ణాటక, హైద్రాబాద్-పూర్ణ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగుతోందన్నారు. ఎంపి నిధులతో హైమాక్స్ లైట్లు, ప్రత్యేక అంబులెన్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుంటే కొందరు బిఆర్ఎస్ ప్రభుత్వంపై విషం చిమ్మడం మానడం లేదని విచారం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ హయాంలో భారత దేశం రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో తెలంగాణాల అభివృద్ధి చెందడం తథ్యమని షేక్ ఫరీద్ వివరించారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**సిద్దిపేట జిల్లాలో 7786 మందికిగానూ 5366 మంది హాజరు**

**పరీక్ష తీరును పరిశీలించిన కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని సిద్దిపేట పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించారు. ఉదయం 10.15 నిమిషాలకు పరీక్ష కేంద్రాల వద్ద గేట్లు మూసి వేస్తారని అధికారులు చెప్పడంతో అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట, రెండు గంటల ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. 20 పరీక్షకేంద్రాలలో 7786మంది అభ్యర్థులు పరీక్ష రాయల్సి ఉండగా 5366 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. 2420 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఉదయం స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు పరీక్ష పేపర్లను తరలించడంతో పాటు పరీక్ష కేంద్రాలలో జరిగిన పరీక్షాతీరును జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ పరిశీలించారు. అన్నిశాఖ అధికారుల సమన్వయంతో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. కాగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీపీ శ్వేత అధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించడంతో పాటు 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తును పరీక్ష జరుగుతున్న తీరును సీపీ శ్వేత పరిశీలించారు. మొత్తం మీద గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.



పరీక్ష తీరును పరిశీలిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

### సంగారెడ్డి జిల్లాలో

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ శరత్**

**62.35 శాతం మంది హాజరు**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 11, ప్రభాతవార్త:** జిల్లాలో టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. ఆదివారం సంగారెడ్డి, సదాశివపేట పట్ట ణంలో పలు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ తీరును పరి శీలించారు. సంగారెడ్డిపట్టణంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్, రాయల్ కాలేజీ, అక్షయ జూనియర్ కళా శాల, సదాశివపేట పట్టణంలోని సెయింట్ మేరీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరును ఆయా కేంద్రాలలో చీఫ్ సూపరిండెంట్‌తో ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను కలియ తిరిగి పరీక్ష నిర్వహణ ప్రక్రియను నిశితంగా పరిశీ లించారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు 8,654 మంది హాజరు కావలసి ఉండగా 5,396 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 3,258 మంది అభ్యర్థులు గైరాజరైనట్లు తెలిపారు.

62.35 శాతం హాజరు నమోదయిందన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్స్, లైజనింగ్ అధికా రులు, తహసీల్దార్ ఉన్నారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి పటాన్‌చెరువు మండలం రుద్రారం వద్ద గల గీతం కళాశాల, పటాన్‌చెరువులోని శిశు విహార్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన గ్రూప్-1 ప్రిలి మినరీ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అదనపు కలెక్టర్ వెంట డిపిఓ సురేష్ మోహన్, ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు ఉన్నారు.



మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

## ఘనంగా తెలంగాణ సాహిత్య దినోత్సవం

**హాజరైన టిఎస్‌హెచ్‌డిసి చింతా ప్రభాకర్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎస్‌హెచ్‌డిసి చింతా ప్రభాకర్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సాహిత్యదినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనంలో జిల్లాలోని కవులు, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ, తెలుగు కవులను ఘనంగా సత్కరించారు. విజయా డెయిరీ ఆధ్వర్యంలో జై పాడి రైతన్న అనే పాటల సీడీని చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కవులకు కళాకారులకు చాలా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఇతర అధికారులు, కవులు, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి కుంట(చెరువు)ను కాపాడాలి



మాట్లాడుతున్న గ్రామస్థులు

**దుబ్బాక, జూన్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలో బల్వంతపూర్ గ్రామానికి చెరువు లేదు ఉన్నదల్ల ఒకే ఒక కుంట ఇది బురుగు కుంట ఇదే కుంట గ్రామానికి చెరువై బతుకమ్మ, గణేష్ నిమజ్జనానికి అలాగే మూగజీవులకు దూపనుతీరుస్తూ గ్రామానికి జీవనాధారమైంది. బురుగు కుంట (చెరువు)లో కొంత మంది రైతులు మట్టి పోసి కుంట(చెరువు)ని పూడ్చలని చూస్తున్నారు. ఇప్పటికే కుంట(చెరువ)లో చాల వరకు మట్టి పొయ్యడం జరిగింది. దినిని గ్రాహించిన గ్రామస్తులు కుంట వద్దకు వెళ్లి కుంట(చెరువు)లో మట్టి పోయవద్దని ఆందోళన చేపట్టారు. పూర్వీకుల నుండే ఈ కుంట గ్రామానికి చెరువుగా ఉపయోగపడుతుందన్నారు. గ్రామానికి జీవనాధారమైన చెరువు కబ్జాచేయడం బాధాకరమన్నారు. చెరువుని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుబ్బాక తహాశీల్దార్‌కి ఫిర్యాదుచేశారు. కుంట( చెరువు)లో మట్టిని పోసే వారిపై చర్యతీపుకుని గ్రామ జీవనాధారమైన చెరువుని కాపాడలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

## సజావుగా టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూన్11 ప్రభాతవార్త:** ఆదివారం జిల్లాలోని 7 కేంద్రాలలో నిర్వహించిన టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. జిల్లాకు 3,293 అభ్యర్థులకు కేటాయించగా 2,159 మంది అనగా 65.56 శాంతం అభ్యర్థులు హాజరయ్యారని, 1,134 మంది ప్రిలిమినరీ పరీక్షలకు హాజరు కాలేదన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి ఆదివారం నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల, మెదక్‌లోని గీతా జూనియర్‌కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా జరిగాయని, ఎటువంటి సంఘటనలు జరగలేదని స్పష్టం చేశారు.

## 13న మెగాజాబ్ మేళా..పాల్గొననున్న 15 కంపెనీలు

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 13న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. అదివారం అయన మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక కృషితో సిద్దిపేటలో రూ.52 కోట్లతో ఐటీటవర్ నిర్మించం జరిగిందన్నారు. స్థానిక యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికే ఐటీ టవర్ నిర్మించడం జరిగిందాన్నరు. ఈనెల 15న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్, మంత్రి హరీష్‌రావుల చేతుల మీదుగా ఐటీ టవర్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో సిద్దిపేట నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 13న తెలంగాణ ఐటీ, టాస్క్ అధ్వర్యంలో పొన్నాల శివారులోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా జాబ్ మేళాలలో 15 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. బిటెక్, ఎంబిఎ, ఎంసీఎ, బీఎస్సీ కంప్యూటర్ అర్హత ఉన్న వారికి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జాబ్ మేళాలలో మంత్రి హరీష్‌రావు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. 13న జరిగే మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌ను కలెక్టర్ అదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఐటీ అండ్ టాస్క్ ప్రతినిధులతోకలిసి స్టాల్స్ ఏర్పాటు, రిజిస్ట్రేషన్ సెంటర్‌ను పరిశీలించారు. అయన వెంట ఐటి ప్రతినిధులు శ్రీనివాస్, టాస్క్ ప్రతినిధులు కుమార్, వంశీ, ఏఈ రంజిత్ తదితరులు ఉన్నారు.



మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

# సంస్కృత కవులను, రచయితలను గౌరవించాలి

**సాహిత్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**కొల్చారంలో మల్లినాథసూరి జన్మించడం గర్వకారణం**

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత**

**కొల్చారం, జూన్ 11 ప్రభాతవార్త:** సంస్కృత కవులను, రచయితలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. ఆదివారం కొల్చారంలో తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కోలాచల మల్లినాథసూరి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కోలాచల మల్లినాథసూరి సాహితీ పీఠం సభ్యులు నిర్వహించిన సాహిత్యనీరాజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, సిఎం కెసిఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ముందుగా కొల్చారంలోని ఎల్లమ్మ గుడి నుండి ఆడపడుచులు బతుకమ్మ, బోనాలతో ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ మహాకవి మల్లినాథసూరి కొల్చారం గ్రామంలో జన్మించడం గర్వకారణమన్నారు. మల్లినాథసూరి పేరుపై సంస్కృత విశ్వ విద్యాలయాన్ని పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో నిర్మించాలని సీఎం కేసీఆర్‌కు ఆలోచన ఉండగా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేక కృషితో మల్లినాథసూరి జన్మస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో నిర్మించినట్లయితే ఆయనను గౌరవించి గుర్తించినట్లవుతుందని సీఎం కేసీఆర్‌కు తెలపడంతో కొల్చారంలో స్థల సేకరణ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే ఇందులో భూములు కోల్పోతున్న బాధితులకు నష్ట పరిహారంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి నిర్మించనున్న విశ్వవిద్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించేందుకు వస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ కేసీఆర్‌ను కొల్చారంమీదుగా తీసుకొచ్చి మల్లినాథసూరి విశ్వవిద్యాలయం నిర్మాణానికి భూమి పూజ చేయిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత సమైక్యరాష్ట్రంలో తాను మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తరుణంలో మల్లినాథసూరి పేరున వేద పాఠశాలతో పాటు గ్రంథాలయం నిర్మించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే 14వ శతాబ్దానికి చెందిన కోలాచల మల్లినాథసూరి కొల్చారంలో జన్మించడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఆర్ఐ ప్రభాకర్, ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, సాహితీ పీఠం అధ్యక్షులు జగదీష్ చంద్ర, సర్పంచి ఉమా రాజాగౌడ్, సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ (కండక్టర్), ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ సూరెగోరి నరేందర్ రెడ్డి, వడ్ల ప్రభాకర్, వడ్ల కృష్ణమూర్తి, కొమ్ముల యాదాగౌడ్, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ ఉప సర్పంచి చౌరిగారి చిన్న రాములు, గ్రామ కార్యదర్శి అంజయ్య, చౌరిగారి భాస్కర్, రాజేందర్, రాజాగౌడ్, సంగమిత్ర యువజన సంఘం సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మల్లినాథసూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

## టిఎస్‌పిఎస్‌సి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అభ్యర్థిపై కేసు నమోదు

**సిద్దిపేట రూరల్, జూన్ 11, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి నిబంధనలకు విరుద్ధంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరై పరీక్ష సమయం మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష కేంద్రంలో ఉండకుండా ప్రారంభ సమయంలోనే పరీక్ష ప్రశ్నాపత్రం ఇవ్వక ముందే ఉదయం 10.15 గంటలకు పరీక్ష కేంద్ర నుంచి బయటకు వచ్చిన అభ్యర్థిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయడానికి సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామానికి చెందిన బి.ప్రశాంత్ వచ్చినట్లు తెలిపారు. పరీక్ష రాసేందుకు ఉదయం నిర్ణీత సమయంలోపు పరీక్ష కేంద్రాకిని చేరుకున్న అభ్యర్థి ప్రశాంత్ ఉదయం 10.15 నిమిషాలకు ముందుగా పరీక్ష నిర్వాహకులు ఇచ్చిన అన్సర్ ఓఎంఆర్ షీట్‌లో తన హాల్ టికెట్‌ని తప్పుగా నమోదు చేసినట్లు తెలిపారు. విషయాన్ని గ్రహించిన అభ్యర్థి ప్రశాంత్ వెంటనే తానే చేసిన పొరపాటును గుర్తించి పరీక్ష రాసిన తనకు మార్కులు పడవనే ఉద్దేశ్యంతో ప్రశ్నాపత్రం ఇవ్వక ముందే ఓఎంఆర్ షీట్‌ను పరీక్ష హాల్లో వదిలి పరీక్ష పూర్తి సమయం మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష కేంద్రంలో ఉండక ఉదయం 10.15 నిమిషాలకే పరీక్షా కేంద్రం నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. దీంతో పోలీసులు అతనిని అరెస్టు చేసి తెలంగాణ పబ్లిక్ ఎగ్జామ్స్ మాల్ ప్రాక్టీస్ యాక్టు 1997 ప్రకారం అతనిపై కేసు నమాదు చేసినట్లు వివరించారు. సంఘటనను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు తెలియజేసినట్లు తెలిపారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్

**రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**కొల్చారం, జూన్11 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం వరిగుంతం గ్రామానికి చెందిన అనితకు రూ.36 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కొల్చారంలోని జైన మందిరంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సూరెగోరి నరేందర్‌రెడ్డి, నాగూరి మనోహర్, సందీప్, చిట్యాల యాదయ్య, మనోహర్, సంతోష్ కుమార్, సందీప్, పాంద్ర వెంకటేశం, వెంకట్‌రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన సావిత్రిరెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్**

**పటాన్‌చెరువు, జూన్ 11, ప్రభాతవార్త:** జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలో గల అల్లీనగర్ గ్రామంలో దళితులు ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం సంగారెడ్డిలోని కెవిపిఎస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అల్లీనగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ కంఠస్థలంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించిన గ్రామపంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్‌చేశారు. గ్రామంలోని గ్రామకంఠం స్థలంలో ఎటువంటి అనుమతులులేకుండానే పరిశ్రమను ఏర్పాటుకు ప్రయత్నిస్తుంటే అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామకంఠం ప్రభుత్వ భూమి ఏదైనా ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేయడానికి వీలు లేదని చట్టం చెబుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం కబ్జాకోరులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను కబ్జా కోరులకు కట్టబెడుతున్నారన్నారు. గ్రామకంఠం ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకున్న దళితులపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. అల్లీనగర్ గ్రామంలో కాలుష్య పరిశ్రమ ఏర్పాటును వెంటనే అధికారులు అడ్డుకోవాలని ఆ భూములను గ్రామంలోని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారో తిరిగి అక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ దళితులకు రక్షణ కల్పించాలన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్, కొర్మోని సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

## పికెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 17న మెగా జాబ్ మేళా

**-టిపిసిసి ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, జూన్11 ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 17న నారాయణఖేడ్‌లో మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో ఉద్యోగాలులేకపోవడంతో నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని దృష్టిలో ఉంచుకొని ఎస్ఎస్‌సీ నుండి పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఎంటెక్, బీఈ, బీటెక్ చదివిన నిరుద్యోగులకు 60కి పైగా కంపెనీలలో ఉద్యోగాలు కల్పించేందుకు 17న శనివారం నారాయణఖేడ్‌లోని మా ఫంక్షన్ హాల్‌లో ఐటీ, నాన్ ఐటీ, బ్యాంకింగ్, సర్వీస్ సెక్టార్, కాల్ సెంటర్, మాన్‌ఫ్యాక్చరింగ్ కంపెనీలు పాల్గొంటున్నాయని, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు అర్హతల ఆధారంగా వేతనాలు అందిస్తాయన్నారు. నిరుద్యోగులు క్యూఆర్ కోడ్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో వ్యక్తిగతంగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అభ్యర్థులు తమ ఒరిజినల్స్, జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని, ఎంపికైన వారికి వెంటనే అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సర్పంచి అంజిరెడ్డి, ఎంపీటీసీ రాజునాయక్, ఖేడ్ నాయకులు వినోద్ పాటిల్, నాయకులు మాజీ సర్పంచి సంగమేశ్వర్, రాజు పటేల్, సంగయ్య, రవీందర్, కుంట్ల శ్రీను, షాదుల్ తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, జూన్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోపని వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆదివారం నిర్వహించిన హోమంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సువర్ణ అంజయ్య, వార్డు సభ్యులు సంగయ్య, కిష్టయ్య, నాయకులు మోహన్, రామాగౌడ్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, మల్లయ్య, చంద్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో తెలంగాణ రన్

**జహీరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12వ తేదీన జిల్లా ఎస్‌పి రమణకుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐ తోట భూపతి తెలిపారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కలోని అతిథి గృహం నుంచి ఉదయం 6 గంటలకు తెలంగాణ రన్ ప్రారంభమై పట్టణంలోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల వరకు రన్ కొనసాగుతుందన్నారు. యువకులు, విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐ తోట భూపతి సూచించారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము, మోటార్లు దగ్ధం

**అక్కన్నపేట, జూన్ 11, ప్రభాతవార్త :** మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన గిరిజన రైతు గుగులోతు రాజన్నకు చెందిన ఐదు ఎకరాల పొలంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాముతో పాటు మూడు మోటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిప్రమాదం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు తనగోడును వెల్లబోసుకుంటున్నారు. తహశీల్ అధికారులు రైతు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపి పరిహారం అందించాలని గ్రామస్తులు అంటున్నారు.



దగ్ధమైన మోటర్‌ను చూసి బోరుమంటున్న రైతు



కొత్తగూడెం సిపిఐ మహాసభకు వెళుతున్న సిపిఐ నాయకులు

## కొత్తగూడెం సిపిఐ మహాసభలకు తరలిన నాయకులు

**జహీరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** కొత్తగూడెంలో నిర్వహించే ప్రజా గర్జన మహాసభకు పట్టణంతో పాటు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. మహాసభకు తరలుతున్న నాయకుల వాహనాలకు సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జలాలోద్దీన్ మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో బిజెపి కో హటావో, భారత్ భచావో నినాదంతో దేశం మొత్తం మే 25వ తేదీ నుంచి పోరుబాట కొనసాగుతోందని, ఆదివారం పోరుబాట ముగింపును పురస్కరించుకుని కొత్తగూడెంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్టులు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఒంటెద్దు పోకడలతో ప్రజలకు ఒరిగేదేమీలేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సింలు, మైనొద్దీన్, రాజు, సుధాకర్, కృష్ణ, శ్రీనివాస్, సంజీవ్, స్వరూప, కళావతి తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ నుంచి...**



సిపిఐ బహీరంగ సభకు తరలిన హుస్నాబాద్ నాయకులు

**హుస్నాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిలదీసేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హుస్నాబాద్ నుండి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్ నేతృత్వంలో నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివెల్లారు.వెళ్లిన వారిలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మ, మమత, నిర్మల, రేణుక పాల్గొన్నారు.

## అత్నూర్‌లో రూ. 55 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



అత్నూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న గౌసొద్దిన్

**న్యాల్‌కల్, జూన్ 11, ప్రభాతవార్త:** మండలంలోని అత్నూర్ గ్రామంలో రూ. 55 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసొద్దిన్ శ్రీకారం చుట్టారు. 20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులు, 10 లక్షల ఎన్ఆర్ఈజిఎస్, 5 లక్షల సిడిపి, 12 లక్షల ఎంపిటిసి నిధులు, 8 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగ్రాంపాటిల్(రాజుపాటిల్), బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీయొద్దిన్, చాంద్ పాషా పటేల్, నీలయ్యగౌడ్, అశోక్ పాటిల్, యాదవ్‌రావు, ఖాజా మియా, అబ్దుల్ రహమాన్, చాంద్‌పాషా, మిస్లొద్దిన్, కరామత్ అలీ, యం రమేష్, యం శంకర్, వసీం పటేల్, వీరారెడ్డి, నయిమొద్దిన్, అఖిల్, నాగన్న, రవి యాదవ్, నవీర్, మచ్‌కూరి సురేష్, సద్దాం మైతబ్ అలీ, అఫ్జల్ మియా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, జూన్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈనెల 17న మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. అదివారం బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పర్యటనను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం సభా ప్రాంగాణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, రాజయ్య, సంపత్‌రెడ్డి, బాబు, శ్రీనివాస్, మోహన్, రాజు, చెన్నారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మద్దికుంట స్వామి

**గజ్వేల్, జూన్ 11 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్ ఆటో యూనియన్ ఎన్నికలను ఆదివారం నిర్వహించగా మద్దికుంట స్వామి, పూదరి లింగంలు పోటీపడ్డారు. ఇందులో 150 ఓట్లకు గానూ 90 ఓట్లు పోల్ అయ్యాయి. పూదరి లింగంపై మద్దికుంట స్వామి 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అతనితో పాటు క్యాషియర్‌గా కొండి నరేష్ గెలుపొందారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు మెతుకు సాయిబాబా, ఎండి.అక్బర్, ఖాసీం, బద్రి, కొడిమెల శ్రీను, చంద్రయ్య, భాస్కర్, శ్రీనివాస్, దశరథంలు గెలుపొందిన వారిని పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మద్దికుంట స్వామి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, నాపై నమ్మకంతో గెలిపించిన తోటి ఆటో డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆటో యూనియన్ అధ్యక్షుడిని, కోశాధికారిని సన్మానిస్తున్న దృశ్యం

## జీవితంపై విరక్తితో వృద్ధురాలి ఆత్మహత్య

**మెదక్ అర్బన్, జూన్11 ప్రభాతవార్త:** వయోభారంతో జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ పట్టణంలో ఆదివారం జరిగింది. మెదక్ పట్టణానికి చెందిన రామవ్వ భర్త సత్తయ్య చనిపోయాడు. పిల్లలు లేకపోవడంతో వయోభారంతో జీవితంపై విరక్తి చెంది ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# హామీలు విస్మరించినందుకా.. దశాబ్ది ఉత్సవాలు

### కాంగ్రెస్ పార్టీ నేత చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**మిరుదొడ్డి, జూన్ 11, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ సర్కారు గద్దెనెక్కి తొమ్మిదేళ్లు అవుతున్నా ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైందని దేనికి తెలంగాణ దశాబ్ధి సంబరాలు అని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. దుబ్బాక అత్మగౌరవయాత్రలో భాగంగా అదివారం మండలంలోని లింగుపల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్‌హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన



గ్రామస్థులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

తర్వాత దళిత సిఎం, డబుల్ బెడ్ రూములు, రైతు రుణ మాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. స్వర్గీయ మాజీమంత్రి చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నేరెళ్ల భూమాగౌడ్, మద్దెల రాజేశం, వంజరి సురేష్, విజయ్‌పాల్‌రెడ్డి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ ప్రచార క్షేత్రంగా వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం

### జగద్గురువు శంకర విజయేంద్ర సరస్వతి

**వర్గల్, జూన్ 11 (ప్రభాతవార్త):**

హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ లక్ష్యంగా వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం విరాజిల్లుతుందని జగద్గురువు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్పష్టం చేశారు. స్వామివారి విజయ యాత్రలో భాగంగా ఆదివారం వర్గల్ విద్యాధరి క్షేత్రానికి అనుబంధంగా నిర్మించిన శ్రీ కంటి మఠం, శ్రీ శారదా స్మార్త వేద విద్యాలయాలను కంచి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతి ప్రారంభించారు. అనంతరం భక్తులనుద్దేశించి స్వామి అనుగ్రహ భాషణంచేస్తూ వర్గల్ క్షేత్రానికి కంచి మఠానికి ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు.శ్రీవిద్యాసరస్వతి దివ్యధామం, విభిన్న ఆలయాల సమూహంతో ధర్మ నిష్ఠకు ప్రతీకగా వికసించిందని తెలిపారు. వేద విద్యా పరిరక్షణతో పాటు అన్నదానం, ధర్మ ప్రచారం చక్కగా, ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నట్లు కొనియాడారు. క్షేత్ర వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి అకుంఠిత దీక్ష, అమ్మవారి ఆశీస్సులు క్షేత్ర



విజయేంద్ర సరస్వతి స్వామికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

వికాసానికి కారణాలని చెప్పారు. ముఖ్యంగా సంస్కృతి, ధర్మరక్షణ, సాంప్రదాయాలు జీవన విధానం కావాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చైతన్యంతో ఆదిశంకరులు ధర్మ పరిరక్షణకు శ్రమించగా అదే స్ఫూర్తితో దక్షిణ భారత దేశంలో ధర్మం, శాస్త్రం, ప్రాచీన నాగరికత రక్షించుకోవాలన్నారు. జీవితం పరిమితమైనదని, ఆదిశంకరుల స్ఫూర్తి, ప్రేరణతో ధర్మం సంస్కృతితో కూడిన అభివృద్ధి జరగాలని తెలిపారు. ఆచార వ్యవహారాలు పరిరక్షించుకుంటూ సంస్కృతి సాంప్రదాయాలు హిందూ జీవన విధానం పురాతన క్షేత్రాలు తదితర వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యతను గుర్తెరగాలని సూచించారు. కాగా మొదటగా వర్గల్ ప్రధాన కూడలిలో కంచి స్వామివారికి భక్తులు, హిందూ ధర్మ పరిరక్షకులు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారు శోభాయాత్రతో శ్రీ విద్యాధరి క్షేత్ర సముదాయానికి చేరుకోగా ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న గూడెం మధుసూదన్‌రెడ్డి

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, జూన్ 11, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరువు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరువు మండలం పోచారం గ్రామ పరిధిలోని సాయిదర్శన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న చిల్డ్రన్స్ పార్క్, దేవాలయం, కమ్యూనిటీ హాల్, కాలనీ ముఖద్వారం నిర్మాణ పనులకు ఆదివారం కాలనీవాసులతో కలిసి గూడెం మధుసూదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిదర్శన్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు, జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరావు, కాలనీవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**-లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు దత్తాగౌడ్**

**హుస్నాబాద్ రూరల్, జూన్ 11,ప్రభాతవార్త**

ఉచిత కంటి పరీక్షలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ విజన్‌కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు దత్తాగౌడ్ అన్నారు.ఆదివారం రోజున పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ఉచిత లయన్స్ విజన్ సెంటర్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెంటర్‌లో ప్రతీ రోజు కంటి పరీక్షలు ఉచితంగా జపాన్ కంప్యూటర్‌తో నిర్వహించడంతో పాటు కంటిలో శుక్లాలు వచ్చిన వారికి ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు కరీంనగర్‌లోని రేకుర్తి ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.శాస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచిత రవాణా,భోజనం వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు లయన్ మాదవకాన్, లయన్ షకీల్,తుమ్మనేని రవిందర్,రామకృష్ణ పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



రాచర్ల నరేష్‌ను సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

## మంత్రి హరీష్‌రావును కలిసిన రాచర్ల నరేష్

**జగదేవ్‌పూర్, జూన్ 11 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా మంత్రి హరీష్‌రావును హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు రాచర్ల నరేష్‌కు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసి రాజకీయంగా ఎదుగుతూ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ళు వర్థిల్లాలని ఆశీర్వదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ ఉపసర్పంచ్ బింగి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**

**నర్సాపూర్, జూన్ 11, ప్రభాతవార్త:**

పెళ్లికి వెళ్లి తిరిగి వస్తున్న ఓమిని వాహనం ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామ బస్‌స్టేజీ వద్ద ఆదివారం జరిగింది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం... హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన ఇస్మాయిల్(46) కుటుంబసభ్యులతో కలిసి పాపన్నపేట మండలం అన్నారం గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్లాడు. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి ఓమిని వాహనంలో వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి రెడ్డిపల్లి బస్ స్టేజీ వద్ద ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇస్మాయిల్, ఖదీర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం తరలిస్తుండగా ఇస్మాయిల్ (46) మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఖదీర్, రఫియా, యాస్మిన్, సనలు హైద్రాబాదలో, నర్సాపూర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే టిపిసిసి నేత ఆంజనేయులుగౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను వాహనంలో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు ఆంజనేయులుగౌడ్ వెంట ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్, నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా ఉప్యాక్షులు చంద్రవేఖర్‌నాయి తదితరులున్నారు. అయితే ఓమిని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి తమ ట్రాక్టర్ ఇంజన్ ముందు భాగాన్ని ఢీకొట్టి డ్యామేజ్ చేశాడని ట్రాక్టర్ డ్రైవర్ కన్నంగారి మధు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

# యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌లో పాల్గొనాలి

### టిపిసిసి డెలిగేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 11 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల కుటుంబాలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని టిపిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్‌లోని హరిత రెస్టారెంట్ నుండి రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న శోభ గార్డెన్ వరకు భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 18న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 17 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని యూత్‌కు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ పరీక్షలో 60 నిమిషాలకు 60 ప్రశ్నలు ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే కార్యక్రమాలు, రాష్ట్రంలో సిఎం కెసిఆర్ వైఫల్యాల గురించి క్విజ్ కాంపిటేషన్ ఉంటుందన్నారు. యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ యువ శక్తిని మేల్కొలిపే దిశగా కాంగ్రెస్ పార్టీ ఈ క్విజ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ వెబ్‌లింక్ కూడిన ఎస్ఎంఎస్ పొందడానికి 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. క్విజ్‌పోటీలో పాల్గొన్న వారికి నియోజకవర్గానికి 10 చొప్పున బహుమతులు ఉంటాయని, అత్యధికంగా గజ్వేల్ నియోజకవర్గం నుండే బహుమతులు పొందాలన్నారు. సిఎం కెసిఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని, ప్రజలు కెసిఆర్‌పై అసంతృప్తితో ఉన్నారన్నారు. 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీలేదని, ఉద్యోగావకాశాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ చేరినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సంపల్లి నాగరాజు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మమతారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, కృష్ణారెడ్డి, సమీ, దేవేం దర్, పల్లెపు నర్సింలు, రాజు, నర్సింలు పాల్గొన్నారు.



జశ్వంత్‌రెడ్డిని సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఘన సన్మానం

**సదాశివపేట, జూన్ 11, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ దుర్గా భవాని ఆలయ కమిటీ బాధ్యులు ఆదివారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ చింత ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దూపదీప నైవేద్యం పథకాన్ని అమలులోకి తీసుకురావడం సంతోషకరంగా ఉందన్నారు. పట్టణంలోని శ్రీ దుర్గా భవానిమాత ఆలయానికి దూప దీపం పథకంలో చేర్చేలా చొరవ తీసుకోవాలని ఆలయ కమిటీ బాధ్యులు వినతిచేయగా మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్ర నాగరాజ్ గౌడ్, కమిటి బాధ్యులు కనిగిరి శంకర్, ఎర్ర శ్రీహరి, ఎర్ర రమేష్‌గౌడ్, ఎర్ర గణేష్‌గౌడ్, ఎర్ర నర్సింలుగౌడ్, కనిగిరి క్రిష్ణగౌడ్, ఎర్ర శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర భగవాన్ గౌడ్, ఎర్ర వీరేందర్ గౌడ్, ఎర్ర వెంకటేష్‌గౌడ్, కనిగిరి ధనరాజ్ గౌడ్, ఎర్ర పాలనేత్ర గౌడ్, ఎర్ర శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయ పథకంలో పద్మశాలీలను ఎందుకు చేర్చలేదు

**అఖిల భారత యునైటెడ్ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నర్సింలు**

**చిన్నశంకరంపేట, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బీసీల కుల వృతుల వారికి అందిస్తున్న ఆర్థిక సహాయ పథకం జాబితాలో పద్మశాలీలను ఎందుకు చేర్చలేదని అఖిల భారత యునైటెడ్ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు ప్రశ్నించారు. ఆదివారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ పద్మశాలీలకు కుల వృత్తులు ఉన్నప్పటికి సిఎం కేసిఆర్ అవమానపరిచారని, పద్మశాలీలను వెంటనే జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. పద్మశాలీలు ఓటు బ్యాంకుకోసమే కాకుండా సంక్షేమ పథకాలను అందించాలన్నారు. జాబితాలో పద్మశాలీల పేరు చేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామమని ఆయన హేచ్చరించారు.

## దిలాల్‌పూర్ సర్పంచ్‌ను పరామర్శించిన ఎంపి

**గజ్వేల్ టౌన్, జూన్ 11 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ గ్రామ సర్పంచ్ దయాకర్‌రెడ్డి ఇటీవల మోకాలి చికిత్స చేయించుకోగా విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు గజ్వేల్‌లో నివాసం ఉంటున్న అతని ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, చిట్కుల మహిపాల్‌రెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బయ్యారం గ్రామ సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, సీనియర్ నాయకులు చెప్యాల శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొలిచెలిమి కుమార్, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు పంగ మోహన్‌బాబు, నాయకులు రామ్‌రెడ్డి, బోస్, స్వామిచారి, మహేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జూన్ 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన పంబాల బాలవ్వ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న పాములపర్తి గ్రామ సర్పంచ్ తిరుమల్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థికసహాయాన్ని అందించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తండ కనకయ్యగౌడ్ ఉన్నారు.

## తైక్వాండోతో అత్మరక్షణ, మేధాశక్తి పెరుగుతుంది

**తైక్వాండో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్**



విద్యార్థులకు బెల్టు, ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న రాంమోహన్

**సిద్దిపేట రూరల్, జూన్ 11, ప్రభాతవార్త :** తైక్వాండో నేర్చుకోవడం వలన క్రమశిక్షణ, అత్మరక్షణ, మేధా శక్తి పెరుగుతుందని తైక్వాండో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాంమోహన్ అన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్వర్యంలో అదివారం ఐఎంఎ హాల్‌లో తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. ప్రమోషన్ టెస్టులో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, రాష్ట్ర ప్రతినిధి ధనుష్ చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహారించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బెల్టు, ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంమోహన్ మాట్లాడుతూ తైక్వాండోతో మంచి అరోగ్యం కలిగి ఉంటామన్నారు. జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లు స్పోర్ట్స్ కోటాలో 2 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. పోటీలలో 23 మంది ఎల్లో బెల్ట్, 15 మంది గ్రీన్, 13 మంది విద్యార్థులు బ్లూ బెల్ట్, 10 మంది రెడ్ 1 బెల్టు సాధించారు.కార్యక్రమంలో జిల్లా తైక్వాండో ప్రధానకార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, కోచ్‌లు శివరాజ్, వరుణ్‌రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి తరలివచ్చిన భక్త జనం



పట్నాలు వేసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

**కొమురవెల్లి, జూన్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి అలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామున లేచి కోనేరులో స్నానం అచరించి మట్టి కుండలతో బోనం నైవేద్యంపెట్టి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణం,అభిషేకం,పట్నాలు, గంగారేగు చెట్టుకు ముడుపు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈవో బాలాజీ అధ్వర్యంలో అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఏఈవో కత్తి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌శర్మ, శేఖర్, చైర్మన్ గీస బిక్షపతి, ధర్మకర్త గిరిధర్, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జైన మందిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

**కొల్చారం, జూన్ 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రసిద్ధ జైన మందిర వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. జైనుల ఆరాధ్య దైవమైన 23వ జైన తీర్థంకరుడు పార్శ్వనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డికి ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పెద్ద ఎమ్మెల్సీని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, స్థానిక సర్పంచి ఉమా రాజాగౌడ్, కొల్చారం మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, లింగసానిపల్లి సర్పంచి మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి, పాండరి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.